


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :80 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ గురువారం 25 డిసెంబర్ 2025

## పీపీపీ విధానంపై

# వెనక్కి తగ్గేదేలేదు


**పేదలకు నాణ్యమైన వైద్యం అందించడంలో రాజీ లేదన్న సీఎం**

**పీపీపీ విధానంలోనే మెడికల్ కాలేజీల నిర్మాణమంటూ స్పష్టీకరణ**

**వీజీఎఫ్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 30 శాతం ఆర్థిక సాయం**

**ఆదోని మెడికల్ కాలేజీ నిర్మాణానికి ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందానికి ఆదేశం**


**చిత్తూరు జిల్లా వ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టు విస్తరించాలని సూచన**



పేదలకు నాణ్యమైన వైద్య విద్య, వైద్య సేవలు అందించే విషయంలో ఎక్కడా రాజీపడేది లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలోనే వైద్య కళాశాలల నిర్మాణం చేపడతామని, దీనిపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఇవాళ వైద్యారోగ్య శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారు.పీపీపీలకు వయబులిటీ గ్యాప్ ఫండింగ్పీపీపీ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) విధానాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ఈ పథకం కింద వైద్య రంగంలోని ప్రాజెక్టులకు అయ్యే వ్యయంలో 60 శాతం వరకు ఆర్థిక మద్దతు లభిస్తుందని, ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 30 శాతం వాటాను భరిస్తాయని తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే ఈ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్రం అనుమతులు ఇచ్చిందని పేర్కొన్నారు. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్రంలోనూ వీజీఎఫ్ అమలు చేయాలని సీఎం సూచించారు.ఆదోని మెడికల్ కాలేజీకి సంస్థ ఖరారు రాష్ట్రంలో తొలి విడతగా ఆదోని, మదనపల్లి, పులివెందుల, మార్కాపురం మెడికల్ కాలేజీల నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో ఆదోని మెడికల్ కాలేజీ నిర్మాణానికి ఒక సంస్థ ముందుకు రాగా, ఆ సంస్థతో వెంటనే ఒప్పందం చేసుకొని పనులు ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. మిగిలిన కళాశాలల టెండర్ల ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు.సంజీవని ప్రాజెక్టుపై సమీక్షఈ సమావేశంలో కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన "సంజీవని"పైనా సీఎం సమీక్షించారు. కుప్పంలో ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ, త్వరలోనే ఈ ప్రాజెక్టును చిత్తూరు జిల్లా వ్యాప్తంగా విస్తరించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలనేదే చంద్రబాబు లక్ష్యం

**కేసీఆర్ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి పార్థసారథి ఫైర్**



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ గురించి, ఏపీకి వస్తున్న పెట్టుబడుల గురించి కేసీఆర్ మాట్లాడిన తీరు అభ్యంతరకరమని మండిపడ్డారు. భాష, యాస, ప్రాసలపై పట్టు ఉందని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కుదరదని అన్నారు. విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఏపీకి వస్తున్న పెట్టుబడులపై మీకు ఏవైనా అనుమానాలు ఉంటే... వాటిని పారదర్శకంగా మీకు చూపిస్తామని కేసీఆర్ కు పార్థసారథి సూచించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టిన వారు తెలంగాణలో కూడా పెట్టుబడులు పెట్టారని చెప్పారు. రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలనేదే తమ ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని... ఈ విషయాన్ని ఆయన ఎన్నోసార్లు చెప్పారని గుర్తు చేశారు. ఐదేళ్ల వైసీపీ విధ్వంసం నుంచి అమరావతిని అభివృద్ధి చేస్తుంటే... మీరు ఇలా మాట్లాడటం తగదని అన్నారు.

# ఆరావళి మైనింగ్‌పై వెనక్కి తగ్గిన కేంద్రం..

ఆరావళి పర్వత శ్రేణుల పరిరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పర్వత శ్రేణిలో కొత్తగా ఎలాంటి మైనింగ్ లీజులు మంజూరు చేయవద్దని పూర్తిస్థాయిలో నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ నుంచి గుజరాత్ వరకు విస్తరించి ఉన్న మొత్తం ఆరావళి ప్రాంతానికి ఈ ఆదేశాలు వర్తిస్తాయని కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (MoEF&CC) స్పష్టం చేసింది.అక్రమ, అనియంత్రిత మైనింగ్‌కు అడ్డుకట్ట వేయడంతో పాటు ఈ పర్వతాలను ఒకే భౌగోళిక వ్యవస్థగా పరిరక్షించడమే తమ లక్ష్యమని కేంద్రం పేర్కొంది. ఈ నిషేధాన్ని మరింత పటిష్ఠంగా అమలు చేసేందుకు గాను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (%×జఖీ=జు%)కు కీలక బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం ఉన్న నిషేధిత ప్రాంతాలకు అదనంగా, మైనింగ్‌ను శాశ్వతంగా నిషేధించాల్సిన మరిన్ని ప్రాంతాలను శాస్త్రీయంగా గుర్తించాలని ఆదేశించింది. అలాగే మొత్తం ఆరావళి ప్రాంతానికి 'సుస్థిర మైనింగ్ యాజమాన్య ప్రణాళిక'ను రూపొందించాలని సూచించింది.ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే అనుమతులతో నడుస్తున్న మైనింగ్ కార్యకలాపాలపై మరింత కఠిన నిబంధనలు అమలు చేయాలని, పర్యావరణ నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా చూడాలని కేంద్రం రాష్ట్రాలకు స్పష్టం చేసింది. భూగర్భ జలాలను పరిరక్షించడంలో ఆరావళి పర్వతాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటి సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించింది.

# మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్..

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఈరోజు గుంటూరు జిల్లా ఇప్పటం గ్రామాన్ని సందర్శించారు. మూడేళ్ల క్రితం ఇచ్చిన హామీ మేరకు అక్కడ నివసిస్తున్న వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మను ఆయన కలిశారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న పవన్ కల్యాణ్, ఆప్యాయంగా ఆమెను ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరమ్మకు రూ.50 వేల ఆర్థిక సహాయం అందిస్తానని, ఆమె మనవడి విద్య కోసం మరో రూ.లక్ష అందజేస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. అంతేకాదు తన జీతం నుంచి ప్రతి నెలా రూ.5 వేల సాయం చేస్తానని హామీ ఇచ్చారు. "నాలుగు రోజులుగా రావాలనుకున్నాను కానీ అధికారిక పనుల వల్ల వీలుకాలేదు. ఈరోజు మాత్రం మీకిచ్చిన మాట నిలబెట్టుకోవడానికి అన్ని పనులు వాయిదా వేసుకుని వచ్చాను" అంటూ పవన్ భావోద్వేగంగా మాట్లాడారు. 2022 నవంబర్‌లో పవన్ కల్యాణ్ ఇప్పటం గ్రామాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ కోసం భూములు ఇచ్చిన గ్రామస్తుల ఇళ్లు అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో కూల్చివేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ సమయంలో నాగేశ్వరమ్మ పవన్ కల్యాణ్‌ను కలిసి, ఎన్నికల్లో గెలిచిన తర్వాత తన ఇంటికి రావాలని కోరగా ఆయన మాటిచ్చారు. 2024 ఎన్నికల్లో జనసేన-టీడీపీ-బీజేపీ కూటమి అధికారంలోకి రావడంతో పవన్ కల్యాణ్ తన మాటను నిలబెట్టుకుంటూ ఇప్పటం గ్రామానికి వచ్చారు. ఇది ఆయన రాజకీయ జీవితానికి మాత్రమే కాదు, వ్యక్తిగత విలువలకు కూడా నిదర్శనంగా నిలిచిందని గ్రామస్తులు అంటున్నారు



## ఇస్రో చరిత్రలోనే అతి భారీ

# ఉపగ్రహ ప్రయోగం గ్రాండ్ సక్సెస్

**-ఇస్రో 'బాహుబలి' ఘనవిజయం!-నింగిలోకి అతిపెద్ద కమ్యూనికేషన్ శాటిలైట్**

**-అంతరిక్షం నుంచి నేరుగా మొబైల్‌కు ఇంటర్నెట్-ఢీకొనే ముప్పు తప్పించేందుకు 90 సెకన్ల పాటు నిలిపివేత-తర్వాత విజయవంతంగా ప్రయోగం**



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో మైలురాయిని అధిగమించింది. తన అత్యంత శక్తిమంతమైన 'బాహుబలి' రాకెట్ LVM3-M6 ద్వారా అమెరికాకు చెందిన 'బ్లూబర్డ్ 6' (BlueBird 6) ఉపగ్రహాన్ని బుధవారం విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి జరిగిన ఈ ప్రయోగం భారతీయ అంతరిక్ష రంగ చరిత్రలో అతిపెద్ద వాణిజ్య విజయంగా నిలిచిపోయింది.

ఉదయం 8:55 గంటలకు రెండో లాంచ్ ప్యాడ్ నుంచి 43.5 మీటర్ల ఎత్తున్న ఎల్వీఎం3 రాకెట్ గంభీరంగా నింగిలోకి ఎగిసింది. ప్రయాణం మొదలైన 15 నిమిషాలకే లక్ష్యానికి చేరుకుని, భూమికి 520 కిలోమీటర్ల ఎత్తులో ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టింది. 6,100 కిలోల బరువున్న ఈ బ్లూబర్డ్ ఉపగ్రహం భారత గడ్డపై నుండి ప్రయోగించిన అత్యంత భారీ ఉపగ్రహంగా రికార్డు సృష్టించింది.అమెరికాకు చెందిన 'ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్' రూపొందించిన ఈ ఉపగ్రహం ప్రత్యేకత ఏంటంటే.. దీనివల్ల ఎలాంటి అదనపు పరికరాలు లేకుండానే సాధారణ స్మార్ట్‌ఫోన్లకు నేరుగా అంతరిక్షం నుంచి 4G/5G బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుతాయి. ఈ ప్రయోగంలో ఒక ఆసక్తికరమైన మలుపు చోటుచేసుకుంది. ముందుగా ఉదయం 8:54 గంటలకే రాకెట్ బయలుదేరాల్సి ఉంది. కానీ రాకెట్ వెళ్లే మార్గంలో అంతరిక్ష వ్యర్థాలు, లేదా ఇతర ఉపగ్రహాలు ఢీకొనే ప్రమాదం ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు గుర్తించారు. దీంతో అప్రమత్తమైన ఇస్రో, కచ్చితమైన సమయ పాలనతో ప్రయోగాన్ని 90 సెకన్ల పాటు ఆలస్యం చేసి, 8:55 గంటల 30 సెకన్లకు ప్రయోగించింది. తద్వారా పెను ప్రమాదాన్ని నివారించి విజయాన్ని అందుకుంది.ప్రయోగం విజయవంతమైన తర్వాత ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ మాట్లాడుతూ.. "ఎల్వీఎం3 రాకెట్ తన అద్భుతమైన ట్రాక్ రికార్డును మరోసారి నిరూపించుకుంది. ప్రపంచంలోనే అత్యుత్తమ రాకెట్లలో ఇదొకటని నిరూపితమైంది" అని సంతోషం వ్యక్తం చేశారు. ఇది ఇస్రో చేపట్టిన మూడవ పూర్తి స్థాయి వాణిజ్య మిషన్ కావడం విశేషం.

# నూతన అంబులెన్స్లను ప్రారంభించిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం..

అక్షర విజేత అరకులోయ.

అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనుజరాణి, పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి ఎంపీ నిధులతో 1 అంబులెన్స్ మరియు యూనివర్సల్ సంపో జనరల్ ఇన్సూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సురక్ష,హమేషా ఆప్కే సాథ్ నిధులతో 1 అంబులెన్స్ ను అరకు వ్యాలీ మండల కేంద్రంలో గల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాంగణంలో బుధవారం, ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం గారి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడంజరిగింది. డుంబ్రిగూడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు అరుకు ఏరియా ఆసుపత్రి కి చెరో ఒకటి అంబులెన్స్ ను కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, మాట్లాడుతూ అత్యవసర సేవలు కొరకై అంబులెన్సు ఎల్లవేళలా గిరిజనులకు 24 గంటలు అందుబాటులో ఉంటాయని అన్నారు. సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు అత్యవసర వైద్య సేవలు మరింత వేగంగా,సులభంగా అందించేందుకు ఈ అంబులెన్సు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. ఈ సందర్భంగా అంబులెన్స్లకు నిధులు కేటాయించిన అరకు ఎంపీ శ్రీమతి గుమ్మ తనుజరాణి గారికి మరియు యూనివర్సల్ సంపో జనరల్ ఇన్సూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సురక్ష,హమేషా ఆప్కే సాథ్ కంపెనీకు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య,అరకు వ్యాలీ మండలం సూపర్ జడ్పీటీసీ సభ్యులు కమ్మిడి అశోక్, వైసీపీ అరకు నియోజకవర్గం బూత్ కమిటీ ఇన్చార్జ్ విజయ్ పాంగి,అరకు వ్యాలీ మండలం సూపర్ ఎంపీపీ నరసింహమూర్తి, డుంబ్రిగూడ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పరుశు రాం,వైసీపీ అరకు వ్యాలీ మండలం బూత్ కమిటీ



ఇన్చార్జ్ బోయి కిరణ్ కుమార్,ఎంపీటీసీ శెట్టి ఆనంద్, దురియ ఆనంద్ కుమార్,సమర్డి శత్రుగును,స్వాభిరామచందర్,కూడా పాపారావు, సర్పంచ్ ఒరబోయిన సుబ్బారావు,సుంకర మెట్ట గ్రామ పంచాయతీ అధ్యక్షుడు కొర్ర అర్జున్ రావు,మాజీసర్పంచులు నాగరాజు,జగన్,వైసీపీ నాయకులుజన్నిఅర్జున్,నాగేష్,కామేష్ ,శంకర్ దశమి,వార్డు సభ్యులు శివ,డాక్టర్లు,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాల్మికీ మహిళా శక్తికి నాయకత్వ జిల్లా అధ్యక్షురాలు బాధ్యత

### - గుడిసె కృష్ణమ్మ కి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేందర్ రెడ్డి. ఎన్. రాకేష్ రెడ్డి





అక్షర విజేత మంత్రాలయం

కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలిగా గుడిసె కృష్ణమ్మ కి మరియు ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్ కి శుభాకాంక్షలు బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి , యువ నాయకులు శ్రీ ఎన్. రాకేష్ రెడ్డిఈ కార్యక్రమానికి మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ముఖ్యంగా హాజరై, గుడిసె కృష్ణమ్మ మరియు నాగరాజు యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్. రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, వాల్మికులకు పెద్దపీట వేసి జిల్లా స్థాయిలో కీలక బాధ్యత అప్పగించిన గౌరవనీయ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి అలాగే యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్న యువనేత శ్రీ నారా లోకేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.
అలాగే, గుడిసె కృష్ణమ్మ నాయకత్వంలో కర్నూలు జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పెద్దకడుబురు టీడీపీ మాజీ మండల ఈరన్న బసలదొడ్డి , కౌతాళం మండల అధ్యక్షులు సురేష్ నాయుడు ,కోసిగి మండల మాజీ అధ్యక్షులు జ్ఞానేష్ సతీష్ నాయుడు, పెద్దకడుబుర్ మండల టీడీపీ అధ్యక్షులు బసలదొడ్డి మల్లికార్జున మరియు జిల్లా నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వాల్మీకి బోయలకు దక్కిన అరుదైన అవకాశం

### -టిడిపి జిల్లా మహిళా అధ్యక్ష రాలు గుడిసె కృష్ణమ్మ
### -సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి లక్ష్మణ్

అక్షర విజేత మంత్రాలయం

గుడిసె కృష్ణమ్మ కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకార మహోత్సవం.

మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న.

కర్నూలు జిల్లా కర్నూల్ టౌన్ లో తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలుగా గుడిసె కృష్ణమ్మ ప్రమాణ స్వీకారం చేయుచున్న శుభ సందర్భంగా మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న శ్రీమతి గుడిసె కృష్ణమ్మకు శుభాకాంక్షలు తెలిపి, ఆమెకు ఘన సన్మానం చేసి వాల్మీకి బి లక్ష్మన్న ఆమెను ఆశీర్వదించారు.

గుడిసె కృష్ణమ్మ ప్రమాణ స్వీకార మహోత్సవానికి నాగరాజు కర్నూలు ఎంపీ, సోమిశెట్టి వెంకటేశ్వర్లు. కూడా చైర్మన్, చైర్మన్ నాగేశ్వరరావు, మాజీ కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు పి తిక్క రెడ్డి, మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి, మాజీ మంత్రివర్యులు కె ఈ ప్రభాకర్ , కోడుమూరు జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకే పోగు రాంబాబు , బోయహక్కుల సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాస నాయుడు ,మొదలగు అతిరథ మహారథులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# క్రిస్మస్ సందర్భంగా అప్పనపాలెంలో భోజనాలు ఏర్పాటు



ప్రత్తిపాడు ప్రతినిధి, అక్షర విజేత : అప్పలపాలెంలో దేవుని పరిశుద్ధ మందిరంలో పాస్టర్ ఎలైజా ఆధ్వర్యంలో మంగళవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ వేడుకల్లో సుమారు వెయ్యి మందికి గ్రామ ప్రజలకు, సంఘ సభ్యులకు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎలైజా మాట్లాడుతూ ప్రతి ఏడాది క్రిస్మస్ దేవుని మందిరంలో క్రిస్మస్ పండుగ జరుపుకునే రోజున భోజనాలను పెట్టడం జరుగుతుందని, ఇలా భోజనాలు పెట్టడం వల్ల చాలా సంతోషంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిలర్లు దేగల రమణ,కోరాడ ప్రసాద్,మాజీ కౌన్సిలర్ సుంకర సుబ్బారావు,జాన్ పిన్ని, పెండ్యాల మోసే, వాతాడ దేవిడ్ రాజ్,దారా మణికంఠ, అంతిరెడ్డి ఏసు పాదం,సంఘ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# రోడ్ సేఫ్టీ అవేర్నెస్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ సూచనలు వివరిస్తున్న ఎమ్మిగనూరు డిఎస్పి భార్గవి .గోనెగండ్ల ఇంచార్జ్ సిఐ చిరంజీవి



అక్షర విజేత ఎమ్మిగనూరు

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు సర్కిల్ నుండి కర్నూల్ టూ కోడుమూరు లైన్ వెళ్లే వాహనాలకు తగు సూచనలు మరమ్మత్తులు లేని రోడ్లు పరిశీలించి అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ చేయగలిగే వాహనాల డ్రైవర్లకు మరియు బైకులపై ప్రయాణించే వారికి హెల్మెట్ ధరించాలి. అతివేగంగా వెళ్లకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వెహికల్లను సీజ్ చేయడం జరుగుతుంది. అని తెలియజే సిన ఎమ్మిగనూరు పోలీస్ సబ్ డివిజన్ ఆఫీసర్ భార్గవి ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోనెగండ్ల మండలం ఇంచార్జ్ సిఐ చిరంజీవి. మాట్లాడుతూ. సేఫ్టీ గురించి తెలుసుకోవలసిన జాగ్రత్తలు రోడ్ సేఫ్టీ. అవేర్నెస్ ప్రోగ్రామ్స్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ గురించి తగు సూచనలు తెలియజేయడం జరిగింది.

# ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ప్రముఖ నాయకులు తోట మల్లికార్జునరావు జన్మదిన వేడుకలు



చిలకలూరిపేట అక్షర విజేత

చిలకలూరిపేట నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా మాజీ అధ్యక్షులు ఆలపాటి ఆంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం నాడు తోట మల్లికార్జునరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా సెక్రెటరీ ఎస్ డి సిద్ధిక్‌తో కలిసి ఆంజనేయులు మల్లికార్జునరావును దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు రవి కిరణ్, వీరుతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొని మల్లికార్జునరావుకు అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్పకు సన్మానం



ప్యాపిలి(అక్షర విజేత):

రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప బుధవారం రోజున ప్యాపిలి పట్టణానికి వచ్చిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మనోరమ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. పట్టణ ఎస్టీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని వెంకటప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్లప్ప, నాగరాజు, ఝాన్సీ, మహేంద్ర, శేఖర్, బ్రహ్మేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# దేవుని పరిశుద్ధ మందిరంలో క్రిస్మస్ వేడుకలు



ప్రత్తిపాడు ప్రతినిధి అక్షర విజేత : అప్పలపాలెం గ్రామంలో దేవుని పరిశుద్ధ మందిరములో పాస్టర్ ఎలైజా ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కౌన్సిలర్లు దేగల రమణ,కోరాడ ప్రసాద్,మాజీ కౌన్సిలర్ సుంకర సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పరిశుద్ధ మందిరం ఏర్పడి సుమారు 60 సంవత్సరములు అయినది, అప్పటినుంచి ప్రతి ఏడాది క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ప్రభువైన ఏసుక్రీస్తు కృపతో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాము అన్నారు. అలాగే సుమారు 1000 మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాన్ పిన్ని, అంతిరెడ్డి ఏసుపాదం, పెండ్యాల మోసే,వాతాడ దేవిడ్ రాజ్,భొడపాటి లాజర్,దారా మణికంఠ,అప్పనపాలెం సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం పేరునే కొనసాగించాలి.



అక్షర విజేత మెంటాడ: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం పేరునే కొనసాగించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ తామరపల్లి సోములు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతులు జిల్లా కార్యదర్శి రాకోటి రాములుపిలుపునిచ్చారు.

బుధవారం కొండ లింగాల వలస పంచాయతీ పరిధిలో గల గజింగుడ్డివలసలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే పనిలో ఉన్నారని, వేతన దారులకు గతం కంటే కూలి రేటు తగ్గించడం అమానుష్యమని వారు పేర్కొన్నారు. అలాగే పెరుగుతున్న నిత్యవసరాలకు అనుగుణంగా కూలి రేటు 600 రూపాయలకు పెంచాలని,200రోజులుపనిదినాలు పెంచి ఉపాధి వేతన దారులను ఆదుకోవాలని రాములు కోరారు. ఎన్ డి ఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం పేరును మార్చడం అన్యాయమని, చిత్తశుద్ధితో మహాత్మా గాంధీ పేరుతో కొనసాగించాలనివారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చల్లదుర్గ, బొప్పాది సాంబ, రాకోటి అప్పన్న, చల్ల అప్పన్న, రాకోటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# శాంతి భద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ పోలీసింగ్

### -సి ఐ. జి ఏ వి రమణ

అక్షర విజేత మెంటాడ : శాంతి భద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత చేరువ గా పోలీసులు పని చేస్తున్నారని సీఐ జి ఏ వి రమణ అన్నారు. మండలంలోని చింతలవలస గ్రామంలో బుధవారం కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం ఆంధ్ర ఎస్సై సీతారాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రమణ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానస్పద ఫోన్ కాల్స్, లింకులు, మెసేజ్లకు స్పందించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గంజాయి నిర్మూలన విషయంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా గంజాయి వాడడం, అక్రమంగా రవాణా చేయడం, కొనడం అమ్మడం వంటివి చేయ కూడదని అటువంటి వాటిపై పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ సే నో టు డ్రగ్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారి భద్రతా దృశ్య ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఎప్పుడు ప్రజలతో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల కోసం పనిచేస్తామని అన్నారు. అనంతరం గ్రామ యువతకు క్రికెట్ కిట్లను, గ్రామంలోని వితంతు మహిళలకు 20 కిలోలు చొప్పున బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ఎస్సై కె సీతారాం, చింతలవలస గ్రామ సర్పంచ్ కలిశెట్టి సూర్యనారాయణ, ఏఎస్ఐ ఐవి రమణ, ఫీల్డ్ అసిస్టెంట్ లెంక పోలి నాయుడు, గ్రామ పెద్దలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# పవిత్ర క్రిస్మస్ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం,శాంతి, ప్రేమను నింపాలి : ప్రత్తిపాటి

**- సర్వమానవాళి సంతోషాన్ని కాంక్షించే చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి వరం**

**- ప్రతిఒక్కరి సంతోషం.. ప్రతి కుటుంబానికి సంక్షేమం ప్రభుత్వ సుపరిపాలనకు నిదర్శనం**

**- క్రైస్తవులకు, ప్రజలకు, కూటమి పార్టీల శ్రేణులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు**

చిలకలూరిపేట అక్షర విజేత

" పవిత్ర క్రిస్మస్ పర్వదినం మీ కుటుంబాల్లో ఆనందాన్ని, శాంతిని, ప్రేమను, ఆ కరుణామయుని ఆశీస్సులతో ఎనలేని సుఖసంతోషాల్ని అందించాలని కోరుకుంటున్నాను. ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, సేవామార్గాలు ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలి. ఒకరిపై ఒకరు ప్రేమను పంచుకుంటూ, సమాజ, రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు అవుదాం. ప్రతి ఒక్కరి సంతోషం, ప్రతి కుటుంబానికి సంక్షేమమే లక్ష్యంగా ప్రజారంజక పాలన సాగిస్తున్న కూటమిప్రభుత్వ విధానాలు, దూరదృష్టి లక్ష్యాలను ప్రజలు అర్థం చేసుకోవాలి. తమ స్వార్థ ప్రయోజనాలు, కుట్ర రాజకీయాలకు ప్రజల ఐక్యమత్యాన్ని విచ్ఛినం చేయాలని చూస్తున్న దుర్మార్గులకు దూరంగా ఉండాలి. ప్రపంచ పండుగ అయిన క్రిస్మస్ సందర్భంగా కూటమిప్రభుత్వం పాస్టర్లకు గౌరవవేతనం అందించడం, క్రైస్తవ సమాజానికి ఇస్తున్న ఎనలేని గౌరవమనే చెప్పాలి. 6,418 మంది పాస్టర్లకు రూ.50.50 కోట్లు విడుదలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాటపై నిలబడే తన సమర్థతను మరోసారి నిరూపించుకున్నారు. సర్వమానవాళి సంతోషాన్ని కాంక్షించే ఆయన నాయకత్వం ఆంధ్రరాష్ట్రానికి దేవుడిచ్చిన వరం. గతంలో చర్చిల మరమ్మతులకు, పాస్టర్లకు గౌరవవేతనాలు అందించిన నాయకుడు చంద్రబాబు. సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని కాంక్షించే



నాయకత్వ లక్షణాలున్న చంద్రబాబు పాలన, రాష్ట్రానికి ఆ జీసస్ ప్రసాదించిన కరుణగా చూడాలని ప్రజల్ని కోరుతున్నా.క్రైస్తవులకు, రాష్ట్ర ప్రజలకు, కూటమి శ్రేణులకు, టీడీపీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను" అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# సంకల్పం ఉంటే సాధ్యమే..

## పల్లె నుంచి ఢిల్లీ దాకా బొప్పరాజు వెంకటేశం విజయయాత్ర

తర్లుపాడు–అడ్డంకులను అధిగమించి.. ఆశయ శిఖరాన్ని చేరిన గ్రామీణ విజ్ఞాన పరిమళం వెంకటేశం–హెవీ డ్యూటీ హైడ్రాలిక్ ట్రాన్స్‌పోర్టర్‘కు రాష్ట్ర స్థాయి బహుమతితర్లుపాడు (ప్రకాశం జిల్లా): తర్లుపాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బొప్పరాజు వెంకటేశం అరుదైన ఘనత సాధించాడు. రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన (ఇన్‌స్పైర్)లో ప్రతిభ చాటి, ఎన్సీఈఆర్టీ ఆధ్వర్యంలో నిర్వహించబడే జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యాడు.తొమ్మిదవతరగతిచదువుతున్నబొప్పరాజువెంకటేశంతండ్రి బొప్పరాజు శ్రీనివాసులు(సియం) ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు నంద్యాల నాగేశ్వరరావు పర్యవేక్షణలో "హెవీ డ్యూటీ హైడ్రాలిక్ ట్రాన్స్‌పోర్టర్" అనే నమూనాను రూపొందించాడు.ముందుగా మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న ఈ ప్రాజెక్ట్, జిల్లా స్థాయి పోటీల్లోనూ సత్తా చాటి రాష్ట్ర స్థాయికి చేరింది.ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతి సాధించడంతో పాటు, జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది.హెవీ డ్యూటీ హైడ్రాలిక్ ట్రాన్స్‌పోర్టర్ ప్రత్యేకతభారీ బరువులను సులభంగా, తక్కువ ఖర్చుతో ఎలా తరలించవచ్చో ఈ నమూనా ద్వారావెంకటేశంప్రదర్శించాడు. నేటి ఆధునిక రవాణా




రంగంలో హైడ్రాలిక్ వ్యవస్థల ప్రాముఖ్యతను వివరిస్తూ చేసిన ఈ ప్రయోగం న్యాయ నిర్ణేతలను ఎంతగానో ఆకట్టుకుంది.గ్రామీణ ప్రాంత పాఠశాల నుంచి ఒక విద్యార్థి జాతీయ స్థాయికిఎంపికవ్వడం పట్ల పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సుధాకర్, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ వెన్న రాజారామిరెడ్డి, వైస్ చైర్మన్ కొండెబోయిన దుర్గా భవాని, ఇతర ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు




వెంకటేశంను, గైడ్ టీచర్ నాగేశ్వరరావును ఘనంగాఅభినందించారు."కృషి ఉంటే గ్రామీణ విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో అద్భుతాలు సృష్టించగలరని వెంకటేశం నిరూపించాడు. జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయ బృందం గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

# నక్షత్ర ఐఐటి జెఈఈ అకాడమీలో ఘనంగా వీడ్కోలు వేడుకలు









కందుకూరు,

నక్షత్ర ఐఐటి జేఈఈ అకాడమీ వీడ్కోలు వేడుకలు ప్రముఖ అతిథులు మరియు అధ్యాపక బృందం సమక్షంలో ఎంతో ఉత్సాహంగా, గౌరవప్రదంగా నిర్వహించబడ్డాయి. విద్యాసంస్థ నుండి వెళ్తున్న విద్యార్థులకు ఆత్మీయమైన మరియు చిరస్మరణీయమైన వీడ్కోలు పలికేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.–ఈ కార్యక్రమానికి డైరెక్టర్ పి. శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. విద్యార్థుల భవిష్యత్తు విద్యా మరియు వృత్తిపరమైన ప్రయత్నాలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు మరియు రావురి వినీల మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఆర్. చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రమశిక్షణ, పట్టుదల మరియు సమాజ సేవ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఆయన విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు.ఈ వేడుకలో

పొన్నలూరు జడ్ పి హెచ్ ఎస్ రిటైర్డ్ హెడ్ మాస్టర్ బి వెంకట్రావు, టి ఆర్ ఆర్ జూనియర్ కళాశాల రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ తొట్టెంపూడి సుబ్బారావు మరియు అతిదులంతా తమ అనుభవాల నుండి విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను ఆత్మవిశ్వాసంతో, చిత్తశుద్ధితో చేరుకోవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు నిలిచాయి. ఇందులో నృత్యాలు, పాటలు మరియు ఇతర సృజనాత్మక కార్యకలాపాలు విద్యార్థుల ప్రతిభను, జట్టుకృషిని మరియు ఉల్లాసభరితమైన స్ఫూర్తిని ప్రతిబింబించాయి. ఈ ప్రదర్శనలు వేడుకను ఎంతో సందడిగా, చిరస్మరణీయంగా మార్చాయి.?ముగింపు బ్యాచ్ విద్యార్థుల విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిన ఈ వీడ్కోలు వేడుక, విద్యార్థులు మరియు అధ్యాపకులలో మధుర జ్ఞాపకాలను మిగులుస్తూ సానుకూల దృక్పథంతో ముగిసింది.

# జనార్ధనస్వామి ఆలయానికి హుండీ సమర్పణ

ఆలమూరు, : నవ జనార్ధన స్వామి ఆలయాల్లో ఒకటైన ఆలమూరులో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి ఆలయానికి ఆలమూరు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త వెత్సా కోటి సూర్య ప్రకాశరావు (సూరిబాబు), అనంతలక్ష్మి దంపతులు సమకూర్చిన హుండీని బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈఓ బి. నరేంద్ర కుమార్ కు అందజేసారు. అనంతరం మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూరిబాబు దంపతులను ఆలయ కమిటీ ఘనంగా సత్కరించి చిత్రపటాన్ని బహుకరించింది. ఈఓ బి.నరేంద్రకుమార్, సభ్యులు బొబ్బా రాంబాబు, ద్విభాష్యం సత్యలక్ష్మి, చిన్నం సుబ్బలక్ష్మి, అయినవిల్లి శ్రీనివాస్, కట్టా శ్రీనివాస్, సబ్బవరపు రావాయమ్మ, ధారా దుర్గాభవాని, గంగుల రాంబాబు, గుత్తుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్టమస్ కి విద్యుత్ కాంతులతో సిద్ధమైన బెతేస్తా ప్రార్థనా మందిరం

అక్షర విజేత జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం లో క్రిస్టమస్ సంబరాలు వి. మరియానక్షత్రం,మరియు సువార్తికులు సంఘ పెద్దలు, యవనస్తులు ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. గ్రామం అంతా క్యాండిల్ సర్వీస్ చేస్తూ క్రీస్తు జన్మదిన శు భవార్త ను ప్రజలందరికి తెలియపరస్తూ తిరగడం జరిగింది

# ప్రేమ మరియు కరుణకు ప్రతిరూపం: క్రిస్మస్

చిలకలూరిపేట అక్షర విజేత



క్రిస్మస్ పండుగ అనేది కేవలం సంబరం మాత్రమే కాదని, అది లోక రక్షకుడైన యేసుక్రీస్తు జన్మించిన పవిత్ర దినమని చరణ్ తేజ పేర్కొన్నారు. లోకానికి శాంతిని, ప్రేమను, కరుణను పంచడమే క్రీస్తు బోధనల సారాంశమని ఆయన గుర్తు చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఒకరినొకరు గౌరవించుకుంటూ, ఐకమత్యంతో మెలిగినప్పుడే నిజమైన క్రిస్మస్ సార్థకమవుతుందని అభిప్రాయపడ్డారు.చిలకలూరిపేట అభివృద్ధిపై ఆకాంక్ష నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని చరణ్ తేజ ఆకాంక్షించారు. ముఖ్యంగా చిలకలూరిపేట ప్రాంతంలో ఉన్న క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న ఈ వేడుకలు, వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరుకున్నారు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షాన ఉంటుందని, క్రీస్తు చూపిన సేవా మార్గంలో నడుస్తూ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన పునరుద్ఘాటించారు.సేవా కార్యక్రమాల పిలుపుపండుగ అంటే కేవలం విందులు, వినోదాలే కాకుండా, ఆపదలో ఉన్న వారికి సాయం చేయడం కూడా అని ఆయన తెలిపారు. ఈ పవిత్ర దినాన నిరుపేదలకు సాయం అందించి, వారి ముఖాల్లో చిరునవ్వు చూడాలని జనసేన కార్యకర్తలకు, యువతకు పిలుపునిచ్చారు."దేవుని దీవెనలు చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ఈ క్రిస్మస్ ప్రతి ఇంటిలో సంతోషాన్ని నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అంటూ మండలనేని చరణ్ తేజ తన సందేశాన్ని ముగించారు.

# పిఎంకె తండా గ్రామంలో ఎంపీడీవో పర్యటన

రామకుప్పం,అక్షర విజేత :-




పిఎంకె తండా గ్రామాన్ని మాడల్ విలేజ్ చేయడానికి జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి రామకుప్పం ఎంపీడీవో లక్ష్మి కాంత్ గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.పి ఎం కే తండా గ్రామంలో మన పంచాయతీలో రోడ్ల మీద చెత్త వేయకుండా, చెత్త బండి లోనే వేయాలని స్వయంగా పర్యవేక్షించారు. చెత్త బండిని స్వయంగా నడిపారు చెత్త బండి యొక్క పరిశుభ్రత రోజు ఉదయం ఎన్నిసార్లు తిరుగుతున్నారు. చెత్త ఎలా ఎక్కడ వేస్తున్నారనీ బండి ఎలా శుభ్రం చేస్తున్నారు అని అడిగితెలుసుకున్నారు.త్వరలోనే పిఎంకె తాండా పంచాయతీలోని రెండు గ్రామాలు మోడల్ విలేజ్ గా రూపురేఖలుమారబోతున్నాయి ప్రతి ఒక్కరు సహకరించి మన గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుందామనీ రాష్ట్రానికి మాడల్ గా ఉందాంమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీకాంత్ ,పంచాయతీ సెక్రెటరీ, స్థానిక టీడీపీ నేతలు కృష్ణా నాయక్, మునిరాజ్ నాయక్ మరియు యువత పాల్గొన్నారు.

# వ్యాపార రంగం మరింతగా విస్తరించాలి



తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పట్టణంలో వ్యాపార రంగం మరింతగా విస్తరించాలని తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవతాయని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీవీఎస్ షోరూంను ఆయన బుధవారం ప్రారంభించారు. అనంతరం కంపెనీ డీలర్ కొల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన టీవీఎస్ షోరూంను పట్టణంలో ప్రారంభించడం హాసినియమని అంటూ షోరూం యజమాని సురేష్ ను అభినందించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పైబోయిన రఘు, పాలూరి వెంకటేశ్వరరావు, రామ లక్ష్మణ్, పిడుగు రామ్మోహన్ పాల్గొన్నారు.

# కనిగిరి-నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు..

**క్రీస్తు జననం శాంతికి సంకేతం..-వైఎస్సార్‌సీపీ నియోజకవర్గం ఇంచార్జి దద్దాల.**

కనిగిరి టౌన్,

నియోజకవర్గం ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన దద్దాల నారాయణయాదవ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,క్రైస్తవులు పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన కనిగిరి నియోజకవర్గం క్రైస్తవ సోదరులను ఆకాంక్షించారు.ఈ మేరకు బుధవారం పార్టీ కార్యాలయం నుండి ఓ ప్రకటన విడుదల చేశారు.క్రీస్తు జననం శాంతికి సంకేతమని,తన జీవితం,మరణం ద్వారా లోకానికి సరైన మార్గాన్ని ఏసు ప్రభువు చూపారని తెలిపారు.ప్రేమ, కరుణ,దయ క్షమాగుణానికి క్రిస్మస్ పండుగ ప్రతీక అని,మానవాళికి శాంతి సందేశాన్ని బోధించే పండుగన్నారు. అలాగే ఏసు క్రీస్తు చూపిన ప్రేమ మార్గాన్ని అందరూ అనుసరించాలన్నారు.ఆయన కృపతో నియోజకవర్గం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని,ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందమయంగా జీవితం గడపాలని ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు.





# అభివృద్ధి బాట పట్టిన పుల్కల్ సర్పంచ్ లావణ్య- కృష్ణారెడ్డి

### -: సొంత నిధులతో2 మంచినీటి బోర్లు వేయించిన సర్పంచ్

### -: హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు





పుల్కల్ (ప్రతినిధి)

ఈనెల 22న పదవీ బాధ్యతలు చేపట్టిన పుల్కల్ గ్రామ సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి బాధ్యతలు చేపట్టిన రెండు రోజులకే గ్రామంలోని ఆరో వార్డులో తీవ్ర మంచినీటి సమస్య ఉండడంతో విషయం తెలుసుకున్న ఆమె వెంటనే స్పందించి తమ సొంత నిధులతో అట్టి వార్డులో బుధవారం నాడు మంచినీటిబోలును వేయించారు అట్టి బోరులో నీరు బాగా రావడంతో అవార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు అంతేకాకుండా గ్రామ నడి బొడ్డులో ఉన్న బీరప్ప దేవాలయం వద్ద మరో మంచినీటి బోరుబావిని వేయించారు దీంతో గ్రామ ప్రజలు తీవ్ర హర్ష భావం వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా గ్రామంలోని ప్రధాన మురికి కాలువ కొన్ని నెలల నుండి అట్టి కాలువ నిండి మురుగువాసనతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ లావణ్య తమ సొంత ఖర్చులతో అట్టి మురుగును శుభ్రం చేయించారు అనంతరం ఆమె మాట్లాడుతూ తమ గ్రామ అభివృద్దె తమ ధ్యేయమన్నారు తమ గ్రామ అభివృద్ధి కోసం తాము అహర్నిశలు కృషి చేస్తామన్నారు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల బాగోగులను ఎప్పటికప్పుడు చూసుకునే బాధ్యత తమపై ఎంతైనా ఉందన్నారు తమపై నమ్మకంతో తమకు ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు తాము ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు పుల్కల్ గ్రామాన్ని అంచలంచెలుగా అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే దృఢనిచయంతో తాము రాజకీయాల్లోకి వచ్చామన్నారు. కావున గ్రామ ప్రజలు తమకు సహకరిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో. గ్రామ ఉపసర్పంచ్ ప్రవీణ్ .వార్డు సభ్యులు కని గేరి మల్లేశం .మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్ .మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి. బి ఆర్ ఎస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మల్లక్‌పల్లి గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ఉమ్మడి వరంగల్ జిల్లా డిసెంబర్ 24

మల్లక్‌పల్లి గ్రామంలో క్రిస్మస్ వేడుకలను కృప ప్రార్థన మందిరం సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెవ. పాస్టర్ తాటికాయల శ్రీనివాస్ పాల్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ గిన్నారపు లత రామస్వామి, 12వ వార్డు సభ్యుడిని సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం సర్పంచ్ లత రామస్వామి, ఉపసర్పంచ్ కానురి రాజు చేతుల మీదుగా కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్ష కార్యదర్శులు బైరపాక ఏలీయా, గిన్నారపు రవి, ఎం.పి.టి.సి భీంరెడ్డి కర్ణాకర్ రెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కటుకూరి సుధాకర్, కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్, సంఘ నాయకులు బైరపాక రమేష్, తాటికాయల వెంకటస్వామి పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు ఆమంచ మాధవి, దర్శనల నవీన్, బైరపాక యాదగిరి, దాసరి సుష్మా, నారబోయిన హరికృష్ణ, ఇదెలా విజయ, ఎం.డి. సమీరా, గ్రామ నాయకులు తాటికాయల కొమురయ్య, తాటికాయల ఎల్లయ్య, తాటికాయల డేవిడ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు కేక్ పంచిపెట్టారు. కార్యక్రమం అనంతరం అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ లత రామస్వామి, గ్రామ నాయకులు పూలమాల వేసి నివాళు లర్పించారు. అలాగే గ్రామ బొడ్రాయికి కొబ్బరికాయలు కొట్టి గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇరుముడి కట్టి శబరిమలైకి

జోగిపేట)



జోగిపేట్ బుధవారం అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ఇరుముడి కట్టుకొని అయ్యప్ప స్వామియే శరణమంటూ అయ్యప్ప ఆలయంలో పూజలు చేసి ఇరుముడు కట్టుకొని అన్నదాన ప్రసాదం నిర్వహించి శబరిమలైకి బయలుదేరారు 41 రోజుల పాటు నిష్ఠ నిలయంతో భక్తి శ్రద్ధలతో బయలుదేరారు మండలం చెందిన గొల్ల శ్రీనివాస్ స్వామి ధర్మన్నూరు గ్రామానికి చెందిన అనిల్ రెడ్డి స్వామి ఎర్రారం గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ స్వామి తోపాటు మొత్తం 8 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకున్నారు స్వాములను వీడ్కోలు పలకడానికి మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పి జైపాల్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగభూషణం మల్లికార్జున్ గుప్తా ఆందోల్ మండల టిఆర్ఎస్ నాయకుడులు లక్ష్మి కాంత్ రెడ్డి లింగాగౌడ్ చాపల వెంకటేశం అర్జునయ్య వసంత్ రెడ్డి మహేష్ యాదవ్ వీరన్న నరసింహారెడ్డి అశోక్ తదితరులు భక్తులు పాల్గొన్నారు

## కడవేర్గు గ్రామంలో సినిమా చిత్రీకరణ



చేర్యాల,డిసెంబర్25(

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కడవేర్గు గ్రామంలో బుధవారం సినిమా చిత్రీకరణ జరిగింది.ప్రముఖ పర్యావరణ వేత్త,సామాజిక కార్యకర్త వనజీవి రామయ్య(దరిపల్లి రామయ్య)గారి జీవిత చరిత్రను ఆధారంగా తీస్తున్న సినిమా కడవేర్గు గ్రామంలో షూటింగ్ జరుగుతున్న సందర్భంగా ప్రముఖ సీనియర్ సినీ నటుడు బ్రహ్మాజీ,దర్శకుడు వేముగంటి గారిని సిపిఎం సిద్ధిపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఆముదాల మల్లారెడ్డి శాలువాలతో సన్మానం చేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్,జిల్లా కమిటి సభ్యులు దాసరి ప్రశాంత్,చేర్యాల పట్టణ నాయకులు తుప్పతి రాజు,వారితో యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాలకు నట్టలమందు ఎంతో ఉపయోగకరం

-పశు వైద్యాధికారి. కీర్తి



పుల్కల్ (ప్రతినిధి)

రైతులు పోషిస్తున్న మూగజీవాలైన గొర్రెలు. మేకలకు నట్టల మందులు .తప్పకుండా వేయించుకోవాలని పశువైద్యాధికారి కీర్తి అన్నారు. బుధవారం నాడు మండల కేంద్రమైన పుల్కల్ లో పలు రకాల గొర్రెలకు మేకలకు నట్టల మందులను వేయడం జరిగిందన్నారు ముందు జాగ్రత్త చర్యగా తమ మూగజీవాలకు ఎలాంటి రోగాలు రాకుండా ఈ మందులు ఎంతగానో ఉపయోగపడతాయని పశు వైద్యాధికారి కీర్తి అన్నారు అనంతరం ఆమె మాట్లాడుతూ మూగజీవాల పట్ల రైతులు ఏమాత్రం అశ్రద్ధ వహించకుండా ఏ మూగజీవాలైన రోగాల బారిన పడితే రైతులు వెంటనే తమ పశువులను తీసుకొని మండల కేంద్రంలో ఉన్న పశు వైద్య కేంద్రానికి తీసుకురావాలని ఆమె రైతులకు సూచించారు ప్రతిరోజు తమ వైద్య సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటుందన్నారు కావున రైతులు పశు వైద్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి. ఉప సర్పంచ్ ప్రవీణ్ .మాజీ సర్పంచ్ .శ్రావణ్ కుమార్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ చారి ఎల్ ఎస్ సి రాజు. గ్రామ పశుకాపరులు రైతులు పాల్గొన్నారు

## శ్రీ కృష్ణవేణి హై స్కూల్, అల్లిపూర్ బ్రాంచ్‌లో ప్రీ-క్రిస్మస్ వేడుకలు

జహీరాబాద్)

విద్యాసంస్థల చైర్మన్ వెదిరే అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణవేణి హై స్కూల్, లో ప్రీ%-%క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ముఖ్య అతిథిగా పాస్టర్ అరుణ్ కుమార్ హాజరై క్రిస్మస్ పండుగ యొక్క ప్రేమ, శాంతి సందేశాన్ని వివరించారు. ప్రిన్సిపాల్ వసిష్ట రెడ్డి క్రిస్మస్ పండుగ మానవత్వం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన మెరి మాత, జోసెఫ్, గొల్లాళ్లు, రాజులు, జ్ఞానులు నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## సింగితం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దడమే నా లక్ష్యం

### - ప్రమాణస్వీకారంలో సర్పంచ్ శ్రావణి నిరంజన్

రాయికోడ్ 24డిసెంబర్)

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సింగితం గ్రామ సర్పంచ్ గా సోమవారం నాడు అధికారుల సమక్షంలో ప్రమాణస్వీకారం చేసిన సర్పంచ్ శ్రావణి నిరంజన్ మరియు వార్డ్ మెంబర్లు నిరంజన్ మాట్లాడుతూ మునుపెన్నడు లేనివిదంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు, గ్రామస్తుల అందరి సహకారంతో, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందరికి అందేవిదంగా చూస్తానని అన్నారు.అందరికి అన్నివేళలా అందుబాటులో ఉంటానని నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పీజీ మహేష్,వార్డ్ మెంబర్లు, యువ నాయకులు పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్, గౌస్,మాజీ వైస్ ఎంపీపీ శామ్, ఆగమయ్య, అనిల్ చారీ, రామకృష్ణ, దోసపల్లి ప్రభాకర్, మొగులయ్య, మనోజ్ మరియు యువకులు,నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్ వర్డ్ మెంబర్లకు పదవి ప్రమాణ స్వీకారం చేయించిన పంచాయతీ కార్యదర్శి రమేష్, ఏఈ ప్రియ

రేగోడ్



రేగోడ్ మండలం లోని మర్పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్, ఏఈ ప్రియ, అధ్వర్యంలో సర్పంచ్ చాకలి నాగలక్ష్మి నర్సింలు, ఉప సర్పంచ్ బేగరి వీరమ్మ, వర్డ్ మెంబర్లు ప్రమాణం చేసి పదవి బాధ్యతలు చేపట్టినారు. నూతనంగా ప్రమాణం చేసిన సర్పంచ్ చాకలి నాగలక్ష్మి నర్సింలు, ఉప సర్పంచ్ బేగరి వీరమ్మ కు, వర్డ్ మెంబర్లకు పంచాయతీ కార్యదర్శి రమేష్ శాలువాతో సన్మానం చేసి పలు సూచనలు చేశారు.క్రమం తప్పకుండా నెలకు నిర్వహించే సమావేశాలకు రావాలని కోరారు. రెండు నెలలకు ఒక్కసారి నిర్వహించే గ్రామసభ సమావేశాలకు రావాలని కోరారు.ప్రభుత్వం పెట్టబడిన పథకాలపై అవగాహన ఉండాలి అర్హులైన వారికి అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశ కార్యక్రమానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయిని అంజయ్య,భద్రరెడ్డి,కమ్మరి కుమార్, రామకృష్ణ,రవి,తదితర గ్రామ పెద్దలు పాల్గొని పదవి బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ నాగలక్ష్మి నర్సింలు, ఉప సర్పంచ్ బేగరి వీరమ్మ, వర్డ్ మెంబర్లకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు

## నూతన సర్పంచ్‌లకు సన్మానం

రాయికోడ్ 24 డిసెంబర్)



రాయికోడ్ మండలం లోని ఇటికెపల్లి సర్పంచ్ గా ఎన్నికైన తమ్మలి రాజు ను బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుమల శ్రీకాంత్ శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు,మొదటి సారి సర్పంచ్ బరిలో నిలిచి సర్పంచ్ గా ఎన్నికైనా రాజు సేవా దృక్పధం తో ఉంటారని అభిప్రాయ పడ్డారు.అంతకుముందు ఖాంజమాల్ పూర్ సర్పంచ్ నరేష్ మిత్రులు పీపడపల్లి మోహన్, ప్రవీణ్ లతో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## నూతన వస్త్ర పుష్పలంకరణ వేడుకలో పాల్గొన్న వాడబలిజ యూత్ నాయకులు


వాజేడు)



వాజేడు మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో బుధవారం గార సతీష్. విజయలక్ష్మి దంపతుల కుమార్తె దివ్యశ్రీ పుష్పలంకరణ వేడుకలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో వాడబలిజ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గార తిరుపతి మండల కోశాధికారి పానేం సురేష్ గార జనార్ధన్ అల్లి అరవింద్ ఏలేటి రవి రొడ్డ రాంప్రసాద్ పాల్గొన్నారు

## క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

జోగిపేట)



జోగిపేట్ ఆందోల్ నియోజకవర్గం క్రైస్తవ సోదరీ సోదరీమణులకు శు భాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ క్రిస్టమస్ పండగ ప్రేమ శాంతి కరుణ సేవ భావాలను సమాజానికి అందిస్తున్నదన్నారు ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరి జీవితంలో పూర్తిగా నిలవాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఐక్యమాత్రంతో జీవించాలని ఈ పండుగ అందరి జీవితాల్లో ఆనందం ఆరోగ్యం సంశుద్ధి తీసుకురావాలనీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎర్ధనూర్ గ్రామ పంచాయతీ సర్పంచి పంబల జ్యోతి దుర్గ ప్రసాద్ లను సన్మానించిన ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్య

జోగిపేట్



సంగారెడ్డి జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యను ఏర్ధనూర్ గ్రామ సర్పంచ్ పంబల జ్యోతి దుర్గాప్రసాద్ బుధవారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరిషత్ పంకోజ్ అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ మర్యాదపూర్వంగా సన్మానించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో డిపి శంకర్ రవీందర్ సదానంద్ ఏపీఎంఏ వెంకట్ తదితరులు పాల్గొన్నారు